నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
ఆదివారం | 4 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10


## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకవెళ్లుతున్నాం

20 కోట్ల వ్యయంతో మోడల్ బస్టాండ్‌గా హనుమకొండ బస్టాండ్

ఆరు గ్యారెంటీలను నిరుపేదలకు, అర్హులకు అందించేందుకు కృషి

దేవాదాయ , అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

4 లో



## అధికారం దూరమవటంతో అసంబద్ధమైన వ్యాఖ్యలు

వరంగల్‌ను రెండో అతి పెద్ద సిటీగా తయారు చేస్తాం

హిమన్షు ఏ హోదాలో రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించాడు

2 లో

ఆరు గ్యారంటీలు అమలు చేసే విధంగా ముందుకు వెళ్తున్నాం

దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ డ్రైవ్

మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటున్నాం

ఉపాధి హామి కింద మంజూరు చేసిన పనులు త్వరిత గతిన గ్రౌండ్ చేయాలి

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ : పకడ్బందీగా విధులు నిర్వహిస్తూ మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురి కాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసూరి

మిగతా 2లో..

## బీఆర్ఎస్‌లో భారీ కుదుపు

బీఆర్ఎస్‌కి మాజీ డిప్యూటి సీఎం తాటికొండ గుడ్‌బై

కాంగ్రెస్‌లోకి తాటికొండ రాజయ్య !

3 లో





## పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

4 లో



## సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా రూపొందించాలి

పంచాయతి రాజ్, గ్రామీణా భివృద్ధి మంత్రి సితక్క.... వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి

8 లో



## అధికారం దూరమవటంతో అసంబద్ధమైన వ్యాఖ్యలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్: అధికారం దూరమవటంతో ఎమ్మెల్సీ కవిత అసంబద్ధమైన వ్యాఖ్యలు చేస్తున్నారని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దుయ్యబట్టారు. శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీలో జ్యోతి బాపూలే విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అధికారం దుర్వినియోగం గురించి మాట్లాడుతున్న కవిత భద్రాద్రి రామునికి ఏ హోదా లో తన అన్న కొడుకు హిమన్ష్ పట్టు వస్త్రాలు సమ ర్పించాడో సమాధానమిస్తే అన్ని ప్రశ్నలకు సమాధానం దొరుకుతుందని చెప్పారు. అందిన కాడికి ప్రజల సొమ్మును దోచుకున్న వారు ప్రభుత్వ నిధుల దుర్వినియోగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాలో అంట్లు తోముకునే వారు వందల కోట్ల రూపాయలు పెట్టి సొంత ఫ్లైట్ కొనుక్కునే స్థాయికి ఎలా ఎదిగారో ప్రజలకు తెలుసని అన్నారు. లిక్కర్ రాణి లిక్కర్ స్కాం నుంచి బయట పడేందుకు బిజేపి కాళ్లు పట్టుకొని ఒప్పందం చేసుకొని నీతి సూత్రాలు చెప్పుతుంటే వినేందుకు ప్రజలు అమాయకలు కాదని అన్నారు. కల్వకుంట కుటుంబం, బీఆర్ఎస్ నేతలు ప్రజల సొమ్మును అప్పనంగా దోచుకు తిన్నారని ధ్వజమెత్తారు. తాము తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా ఉంటామని బీఆర్ఎస్ నేతలకు అసలే కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై చిల్లర విమర్శలు మానుకోవా లని హితువు పలికారు. బతుకమ్మ, జాగృతి పేరుతో ప్రజల్లో ఉండాలని కవి త చూస్తున్నారని అమె పప్పులు ఇక ఉడకవని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను తొలగించి ఆ పదవి బిసీలకు అప్పగిస్తే మీ చిత్త శుద్దిని నిరూపించుకోవాలని మంత్రి సురేఖ సవాల్ చేశారు. గత ప్రభుత్వ ఎ మ్మె ల్యేలు కబ్జాలకు, రౌడియిజం కే పరిమితం అయ్యారని చెప్పారు. గతంలో ఎం పనులు జరిగినాయో ఎమ్మెల్యే నిధులను కూడా వాడుకోలేక పోయారు, సిఎంఎఫ్, సిడిఎఫ్ ఫండ్ లన వాడుకోలేకపోయారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ పై సవితి తల్లి ప్రేమ చూపెట్టిందన్నారు. వరంగల్ ఎమ్మెల్యే 3 కోట్ల నిధులు కూడా వాడుకోలేదని పేర్కొన్నారు. వరంగల్ ను రెండో అతి పెద్ద సిటీగా తయారు చేస్తామన్నారు. వర్ధన్నపేటలో నూతనంగా గ్రౌండ్‌ను, వరంగల్ బస్టాండ్‌ను నూతనంగా నిర్మిస్తామ న్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేసే విధంగా మందుకు వెళ్తున్నామని తెలిపారు. కవిత ప్రభుత్వంపై చాలా మాటలు మాట్లాడినారని లిక్కర్ రాణి మాట్లాడితే ప్రజలు నవ్వుతారని చెప్పారు.మ మ్ములను విమర్శించే ముందు మీ విపులను చూసుకోవాలని, మమ్ములను విమర్శించే అర్హత మీకు లేదని చెప్పారు. కవిత దమ్ముంటే నిజామాబాద్ లో మళ్లీ పోటీ చేసి గెలువాలని సవాల్ చేశారు. సమావేశంలో వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి




మొదటి పేజీ తరువాయి..

అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మంత్రి సీతక్క ప్రత్యేక అధికారుచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌ల పదవి కాలం ముగిసినందున మళ్లీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని సూచిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధి కారిగా నియమించామని తెలిపారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యత హక్కులు ఉంటాయని , ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని గ్రామ పంచాయ తీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యే క పారిశుద్ధ్య నిర్వహణ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రజలను, యువతను, మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామ సభ నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించాలని మంత్రి సూచించారు. అంతే కాకుండా ప్లాస్టిక్ రహిత గ్రామాల రూప కల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుం టున్నామని, అదే సమయంలో భక్తు లు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుక రాకుండా అవగాహన కల్పించా లన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో సైతం ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసు కోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొం దించేలా మొక్కల సంరక్షణ కు ప్రాధాన్యత కల్పించాలని , అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని తెలిపారు. ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ పంచాయతీల పాలన నిర్వహిస్తాం : కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాలో ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ పంచాయతీల పాలన నిర్వహిస్తామని వారి కి నూతన పంచా యతీరాజ్ చట్టం పై అవగాహన కల్పిస్తామని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రతి గ్రామానికి ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవింగ్ విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస కుమార్, డిపిఓ జగదీశ్వర్, జడ్పి సిఈఓ వెంకటేశ్వర్ రావు, ఈఈ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీ కుదుపు

### బీఆర్ఎస్‌కి మాజీ డిప్యూటి సీఎం తాటికొండ గుడ్‌బై

### కాంగ్రెస్‌లోకి తాటికొండ రాజయ్య !

### బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన రాజయ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి,ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్: మాజీ డిప్యూటి సీఎం , స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కాంగ్రెస్‌లో చేరనున్నారు. వరంగల్ ఎంపి సీటు పోటీపై బీఆర్ఎస్ తనకు స్పష్టత ఇవ్వకపోవడం వల్ల మనస్థాపం చెందినట్లు రాజయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం బీఆర్ఎస్ పార్టీ రాజీనామా చేశారు. ఆయన ఈ నెల 10న కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం.గత ఎన్నికల్లో స్టేషన్ ఘన్పూర్ టికెట్ ను రాజయ్యకు కేసీఆర్ నిరాకరించారు.

ఆయన స్థానంలో కడియం శ్రీహరి కి టికెట్ ఇచ్చారు. దీంతో అప్పటి నుంచే ఆయన తీవ్ర అసహనంతో ఉన్నారు. తన అనుచరులతో చర్చించిన తరువాత పార్టీకి గుడ్ బై చెప్పడమే మంచిదనే నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలిసింది. ఇ ప్పటికే జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో చర్చలు జరిపినట్లు ఆయన వర్గీలు పేర్కొంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉంది. అయితే ఆయన బాటలో నే మరి కొంత మంది బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరే అవకాశలు ఉన్నాయి.

# షైన్‌లో విజ్ఞాన కళా మహోత్సవ సంబరాలు

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ : హనుమకొండ నయీమ్ నగర్ లోని షైన్ పాఠశాలలో ‘ విజ్ఞాన కళా మహోత్సవ సంబరాలు‘ ఘనంగా నిర్వహించారు. వి ద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయడానికి, మన సంస్కృతి సం ప్రదాయాలపై పాఠశాలలో వివిధ ప్రదర్శనలతో విద్యార్థులు వారి నైపుణ్యతను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ హాజరై మాట్లాడతు పిల్లల మానసిక పురోగతికి దోహదం చేస్తాయని పిల్లలను





ప్రశంసించారు. పిల్లలలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తి యుక్తులను వెలికి తీయడానికి సరైన వేదిక పాఠశాల అని కొనియాడారు. అలాగే డైరెక్టర్ రమ మాట్లాడుతూ పిల్లల ప్రదర్శన అద్భుతంగా మన సంస్కృతిని తరతరాలకు వ్యాపింప చేసేలా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కవిత రాణి, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలి: కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మారగోని శంకర్ గౌడ్



కాటారం, ఫిబ్రవరి 3, మేజర్ సూర్యా న్యూస్: కాటారం మండలం దామర కుంట గ్రామంలో కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షులు. అరిగెల వెంకటరాజం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిథిగా కల్లుగీత రాష్ట్ర కార్యదర్శి మారగోని శంకర్ గౌడ్ హాజరై క్యాలెండర్లు ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలన్నారు. మెడికల్ బోర్డు విధానం తొలగించలి వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింప చేయాలని అన్నారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4000 ఇవ్వాలని అన్నారు.

కల్లుగీత కార్మికులందరికీ వృత్తికి ఉపయోగపడే ద్విచక్ర వాహనాలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పల్లె శ్రీను గౌడ్, ఆత్మకూరి స్వామి యాదవ్, మాజీ ఎంపీపీ మంథని రాజ నరసయ్య, రామగుండం శ్రీనివాస్, కనుకుట్ల సమ్మయ్య, కటుకు రామారావు, బాపు గౌడ్, ముక్కెర పోష గౌడ్, వినోద్ గౌడ్, బాలరాజు గౌడ్, మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర సమయంలో సిపిఆర్ ప్రక్రియ ద్వారా ప్రాణాల్ని కాపాడవచ్చు

### జిల్లా సిపిఆర్ శిక్షణ అధికారి డాక్టర్ గోపాలరావు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రస్తుత కాలంలో చాలా మంది చిన్న వయసులోనే గుండెపోటుతో మరణిస్తున్నారని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండడం వలన ప్రాణాల్ని కపడవచ్చని జిల్లా సిపిఆర్ శిక్షణ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. శనివారం చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రైతు వేదిక భవనంలో రెవిన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ శిక్షణను ప్రతి ఒక్కరూ నేర్చుకొని ఆపదలో ఉన్నవారిని రక్షించాలని సూచించారు. అనంతరం సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ, తహసిల్దార్ పణి కుమార్, ఎంపీడీవో భారతి, సిహెచ్ఓ వెంకటేశ్వరరావు, మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, టైపిస్ట్ రజిత, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆర్టీసి అద్దె బస్ డ్రైవర్ల వేతనాలు పెంపు

### యాజమాన్య,కార్మిక వర్గం మధ్య కుదిరిన ఒప్పందం



నర్సంపేట : మేజర్ న్యూస్ (సూర్య ): నర్సంపేట డిపోలో పనిచేస్తున్న టీఎస్ ఆర్టీసీ హెయిర్ బస్ నడుపుతున్న డ్రైవర్లు, క్లీనర్ల వేతన గడువు డిసెంబర్ 31 2023 తో ముగిసినందున నూతన వేతన అగ్రిమెంటు చేయాలని యాజమాన్యాలకు నోటీస్ ఇచ్చిన తరువాత శనివారం ఆర్టీసీ హైర్ బస్ యాజమాన్య యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్, బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ల ఆధ్వర్యంలో యాజమాన్య, కార్మిక సంఘం ప్రతినిధులు మధ్య చర్చలు జరిగి సఫలీకృతమయ్యాయి. ఎక్స్ప్రెస్ డ్రైవర్ కు రూ.15000 నుండి రూ 18000 వరకు, ఆర్డినరీ బస్ డ్రైవర్ కు రూ 13500 నుండి రూ.16000, క్లీనర్ కు ఒక బస్సుకు రూ 3700 నుండి రూ 4100 వరకు, టెంపరరీ డ్రైవర్లకు ఎక్స్ ప్రెస్ కు రోజుకిరూ.1200, ఆర్డినరీకి రోజుకురూ.1100 రూపాయలు ఇవ్వాలని, కార్మికునికి ప్రతినెల 10వ తారీఖు లోపు వేతనం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఈ పెరిగిన వేతనం డిసెంబర్ 31, 2025 సంవత్సరం వరకు అమలులో ఉంటాయాన్నారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యాల ప్రతినిధులు రాష్ట్ర గౌరవాధ్యక్షులు లక్కం ప్రభాకర్ సదానందం, వినయ్ రెడ్డి, రంగయ్య దినేష్ కార్మిక ప్రతినిధులు, డిపో అధ్యక్షుడు మురళి, కార్యదర్శి రమేష్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కోశాధికారి రాజు, శ్రీను, శ్రీకాంత్, అశోక్, వెంకటస్వామి₹, లు పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకులు,మోపెడ్‌లను పంపిణీ చేయాలి

## మోకుదెబ్బనాయకులు రమేష్ గౌడ్ డిమాండ్



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): గీత వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి సేఫ్టీ మోకు, మోపేడ్ లను గీత కార్మికులు లకు పంపిణీ చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.పట్టణం లోని సర్వాపురంలో రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు వాగ్దానం చేసిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు అమలుకు వెంటనే జీ.ఓ. జారీ చేయాలని పేర్కొన్నారు. తాటి చెట్ల పై నుంచి ప్రమాద వషాత్తు పడిన గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు హాస్పిటల్ ఖర్చులు, ఎక్స్ గ్రేషియా గత నాలుగు నెలలుగా ప్రభుత్వం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణా కల్లు గీత కార్పొరేషన్ కు నూతన చైర్మన్, పూర్తి స్థాయి కమిటీని నియమించాలని, గీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ఎక్స్ గ్రేషియా చెల్లింపులకు అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డు ఎత్తి వేయా లని, ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అనంతరం సర్వాపురం సీనియర్ గౌడ సంఘం నాయకులు కొండి రాము గౌడ్ ను జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచారం కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్,రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శీలం వీరన్న గౌడ్, దొంతి సంతోష్ గౌడ్,బుడిగె మల్లేష్ గౌడ్ , ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ కార్యదర్శి కల్లెపు వెంకట్ గౌడ్, మండలం అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, సట్ల సురేష్ గౌడ్, మండ రవి గౌడ్, దొమ్మటి శ్రీనివాస్ గౌడ్, బూరుగు పెద్ద కట్టయ్య గౌడ్, సట్ల సంతోష్ గౌడ్, నాతి వెంకట్ గౌడ్, నాతి శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు పండ్ల పంపిణీ

నర్సంపేట మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణా రాష్ట్ర కన్స్యూమర్ ఫోరమ్ కార్యదర్శి, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు, తెలంగాణా స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ జన్మదినం సందర్భంగా పట్టణంలో ని జిల్లా ఆసుపత్రి లో పేషంట్లకు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ చేతుల మీదుగా అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధి గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ఎ.ఎస్.ఆర్. సేవా సంస్థ ప్రతినిధి ఎర్రబోయిన రాజశేఖర్, కన్స్యూమర్ ఫోరమ్ ప్రతినిధి నాగెల్లి సారంగం గౌడ్, స్వచ్ఛంధ వాలంటీర్ మొగిలి చర్ల రాము సేవక్,హిస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకవెళ్లుతున్నాం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్: రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లుతామని దేవాదాయ , అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హనుమకొండ బస్టాండ్ అవరణలో హను మకొండ నుండి బెంగళూరుకు నడిచే నాలుగు ఏసి స్లీపర్ బస్సులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి కొండా సురేఖ జెండా ఊపి ప్రారంభిం చారు. అనంరం ఆర్టిసిలో కారుణ్య నియామకాలకు సంబంధిం చిన పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమ సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుం టున్నారని తెలిపారు. వరంగల్ నుండి హైదరాబాద్ లాంటి నగరాలకు వైద్య చికిత్సలు తీసుకునేందుకు వెళ్లి రావడానికి నిరుపేద మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా మేలు జరుగుతుంద న్నారు. ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో మహిళలకు ఆర్టిసి దోహదపడు తుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారానే కారుణ్య నియామకాలు వచ్చాయన్నారు. ఉద్యోగ భద్రత రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కారుణ్య నియామకాల ద్వా రా ఉద్యోగం పొందిన కండక్టర్లు బాధ్యతాయుతంగా పని చేసి మంచి పేరు ను తెచ్చుకోవాలని ఆర్టిసికి మంచి పేరును తీసుక రావాలన్నారు.ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉద్యోగ నియామకాలకు చేపట్టడం జరిగిందన్నారు. ఎల్బీ స్టేడియం లో 7 వేల మంది స్టాఫ్ నర్సుల నియామకం జరిగిం దన్నారు. ఇంద్రవెల్లి సభలో రానున్న 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం చేపడతామని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించారని పేర్కొన్నారు. మెనిఫెస్టోలో పెట్టిన వాటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నా యిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే



సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని అన్నారు. 20 కోట్ల వ్యయంతో హనుమకొండ బస్టాండ్ మోడల్ బస్టాండ్ గా రూపాదిద్దుకునేం దుకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బల హీన వర్గాల అందరికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆర్టిసి ఆర్ఎం శ్రీలత మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం వల్ల మహిళలకు అనేక ప్రయో జనాలు కలుగుతున్నాయని అన్నారు. ఈ పథకంతో ఆర్టిసికి మంచి గు ర్తింపు దక్కుతుం దన్నారు. ఇందుకు గర్వపడుతున్నట్లు తెలిపారు. ప్రజల్లో ఆర్టిసి కి మంచి గుర్తింపు వచ్చేలా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషాషేక్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడారు. సమావేశంలో ఆర్టిసి డిప్యూటి ఆర్ఎం మాధవరావు , భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మల్యాల సమ్మక్క, కొండాయి గోవిందరాజుల, నాగులమ్మ దేవాలయాలను దర్శించుకున్న మంత్రి సీతక్క



ఏటూరు నాగారం. ఫిబ్రవరి 3మేజర్ న్యూస్ సూర్య: మాల్యాల సమ్మక్క, కొండాయి గ్రామం లోని గోవిందరాజుల , నాగులమ్మ దేవాలయాలను శనివారం రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ మేడారం మహా జాతర కు అందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నాం అని కోటి మందికి పైగా భక్తులు వచ్చే జన జాతర కు ప్రభుత్వం 105 కోట్ల రూపాయిలు కేటాయించి సలక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. మేడారం జాతరకు వచ్చే రహదారుల పనుల దాదాపు పూర్తి అయ్యాయని, కొండాయి నుంచి ఊరాట్టం వచ్చే రహదారి విషయం అటవీ అధికారుల అనుమతి కొరకు మంత్రి కొండా సురేఖ తో చర్చించి తొందరలోనే అటవీ ఉన్నత అధికారులతో మాట్లాడి రహదారి పూర్తి చేస్తామని అన్నారు. జాతర పనుల విషయం లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్వాలిటీ కంట్రోల్ చేసిన తరువాతే బిల్లుల చెల్లింపు జరుగుతుందని తెలిపారు. వరదల సమయంలో కోండాయి మల్యాల దొడ్ల గ్రామాలు ముంపుకు గురి అయ్యాయి ఇక్కడి గ్రామాలను జాతర అనంతరం వరద ముంపు ప్రాంతాలను వేరే ప్రాంతాలకు తరలిం చడామా, గ్రామ చుట్టూ వరద రాకుండా కరకట్ట నిర్మించా లా విషయం పై ఇంజనీరింగ్ అధికారులతో పూర్తి నివేదిక తెప్పించి , ప్రత్యేక దృష్టి పెడతానని మంత్రి అన్నారు. అంతకు ముందు దొడ్ల బిడ్జిని మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ. టి .డి .ఎ. పి .ఓ. అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )పి శ్రీజ, ఏటూరు నాగారం ఏఎస్పీ సిరిషెట్టి సంకీర్త్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా నీరుకుళ్ల స్టేజి వద్ద చేతి పంపు

### మేడారం ప్రయాణికుల సౌకర్యార్థం చేతిపంపు రిపేరు చేయాలి



ఆత్మకూర్ ఫిబ్రవరి 03,(సూర్య న్యూస్): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో నీరుకుళ్ల గ్రామ స్టేజీ వద్ద ఉన్న చేతి పంపు గత సంవత్సరం నుండి మరమ్మతులు నోచుకోక ప్రజలకు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో ముఖ్యమైన పండుగ అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర భక్తుల అవసరం కోసం ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం వెంటనే ఈ చేతిపంపును రిపేరు చేయించి భక్తులకు గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి సమస్య లేకుండా చేయగలరని స్థానిక ఎమ్మెల్యే రేవురు ప్రకాష్ రెడ్డిని ప్రజలు భక్తులు తో పాటు గౌడ సంఘం మాజీ సొసైటీ అధ్యక్షులు తడక రాజమౌళి సాంబయ్య అశోక్ తాటికొండ ప్రభాకర్ తాటికొండ శోభన్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా

వరంగల్ జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య)పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధ మవడంపై ప్రభుత్వ యాజమాన్య, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా జిల్లా కలెక్టర్ సమావేశమై సమర్థంగా నిర్వహణకు తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రధానోపాధ్యాయులు 10వ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులను సబ్జెక్టులు వారీగా ప్రత్యేక తరగతుల ద్వారా నాణ్యమైన గుణాత్మక విద్యను అందించినప్పుడే ఫలితాలు సాధ్యపడతాయని చెప్పారు.2022-23 సంవత్సరంలో పదవ తరగతిలో జిల్లా 92% ఉత్తీర్ణత సాధించగా సంవత్సరం 100% ఫలితాలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో అర్బన్ మండలాలైన వరంగల్, ఖిల్లా వరంగల్, గీసుకొండ, నర్సంపేట తక్కువ ఉత్తీర్ణత సాధించాయని, ఆయా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులతో మమేకమై ఉత్తమ విద్యాబోధన నిర్వహించాలని అన్నారు. అభ్యాసక పుస్తకం ప్రతి ఒక్క విద్యార్థి వద్ద ఉండాలని, ఏ ఏ సబ్జెక్టులో విద్యార్థిని విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వాటిపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలు పెంపొందించాలని చెప్పారు.విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ప్రత్యేక టెస్టులు కండక్ట్ చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలకు సాధించవచ్చని చెప్పారు.ప్రత్యేక తరగతులు నిర్వహించే విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.అనంతరం వీర్ గాథా విజేత కీర్తి ప్రసన్నను ఘనంగా సన్మానించిన వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఉప్పరపల్లి ఖ్యాతిని ఢిల్లీకి తీసుకెళ్లిన కీర్తి ప్రసన్నను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీర్ గాథా విజేత కాసాని కీర్తి ప్రసన్న విద్యార్థినిని ఇంత చక్కగా గైడ్ చేసిన టీచర్ కే మాధవి లను అభినందించారు. కోటి 37 లక్షల మంది విద్యార్థుల నుండి సూపర్ 100 విజేతగా నిలవడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని, తగిన విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు.

అనంతరం విద్యార్థుల మోడల్ పర్యావరణ జిల్లా పరిషత్ నిర్వహణ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. మేడారం జాతర పురస్కరించుకొని 33 జిల్లాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంపై ప్రతి పాఠశాలలో ఒక మోడల్ జిల్లా పరిషత్ కండక్ట్ నిర్వహించి విద్యార్థుల్లో పర్యావరణం పై అవగాహన పెంపొందించి ప్రచారం మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా మేడారంలో జంపన వాగు ప్రాంతంలో పారిశుద్ధ్యం, రవాణా ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించడం వల్ల పర్యావరణానికి హాని కలిగించే అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవ చ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ఎంఈఓ లు సత్యనారాయణ రంగయ్య విజయ్ కుమార్ రత్నమాల డిఎస్ఓ శ్రీనివాస్ ఏ ఎం ఓ సారయ్య కోఆర్డినేటర్ సుదీర్ బాబు, వీర్ గాథా నోడల్ ఆఫీసర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్ , జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీ రావు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కీర్తి ప్రసన్నను ఘనంగా సన్మానించిన కలెక్టర్ ప్రావీణ్య

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవునూరి ఆనంద్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీర్ గాథా విజేత కాసాని కీర్తి ప్రసన్న, గైడ్ టీచర్ మాధవిలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఘనంగా సన్మానించారు. సన్మాన అభినందన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఉప్పరపల్లి ఖ్యాతిని ఢిల్లీ దాకా తీసుకెళ్లి విద్యార్థులకు కీర్తి ప్రసన్న స్ఫూర్తిగా నిలిచిందని ప్రశంసించారు. కోటి 37 లక్షల మంది విద్యార్థుల నుండి సూపర్ 100 విజేతగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని తగిన విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. కేంద్ర రక్షణ, విద్యా మంత్రుల చేత సన్మానం పొంది రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి తన ప్రతిభతో పాల్గొనడం , అందుకు గైడ్ టీచర్ మాధవి చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయతో పాటు వీర్ గాథా నోడల్ ఆఫీసర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్, జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీ రావులను కలెక్టర్ అభినందించారు. ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు దేవునూరి ఆనంద్ ఆధ్వర్యంలో కలెక్టర్ చేతుల మీదుగా కీర్తి ప్రసన్న, గైడ్ టీచర్ మాధవిలను సత్కరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు వనం కిరణ్ కుమార్, పాల్గొన్నారు.



## కోటగుళ్లను సందర్శించిన నెదర్ లాండ్ దేశస్తులు

గణపురం, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శనివారం నెదర్ లాండ్ దేశస్తులు సందర్శించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్న క్రమంలో వరంగల్ వేయి స్తంభాల దేవాలయం రామప్ప, లక్నవరం ప్రాంతాల సందర్శన అనంతరం కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. నెదర్ లాండ్ కు చెందిన లెదర్ వాక్, నితిన లు ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

## నోపా క్యాలండర్ ఆవిష్కరణ



కేసముద్రం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం లింగాల నేతాజీ ఆధ్వర్యం లో శనివారం మండల కేంద్రంలో నోపా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, కోశాధికారి జంపాల యాకయ్య, ఉపాధ్యక్షు జంపాల విక్రం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం కేసముద్రం పట్టణ అధ్యక్షులు జంపాల రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మడిపల్లి కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులు నాగవల్లి లక్ష్మీనారాయణ, లింగాల నరసయ్య,లింగాల సుధాకర్, మడిపల్లి నాగేష్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మత్స్య పరిశ్రమను అభివృద్ధి దిశగా ప్రభుత్వం చొరవ చూపాలి



## సొసైటీ అధ్యక్షులు నాగరాజు

తొర్రూరు ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్(సూర్య): మత్స్య పరిశ్రమను అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా ప్రభుత్వం చొరవ చూపాలని సొసైటీ అధ్యక్షులు పిల్లినా గరాజు అన్నారు.శనివారంమండలంలోని గుర్తురు రామసము ద్రంపెద్ద చెరువులోచేపలు పట్టిన అనంతరం కమిటీ సభ్యుల సమావేశం లోఅధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూమత్స్య పరిశ్రమను నమ్ముకుని కు టుంబాలు చెరువులో చేపల ఎదుగుదల లేకనానా కష్టాలు ఎదుర్కొం టున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి మత్స్య శాఖను అభివృద్ధి చేయా లనికోరారు.ఈ కార్యక్ర మంలో మత్స్యశాఖ సొసైటీ కార్యదర్శి బోయిని సాంబయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రామ నరసయ్య,మాజీ డైరెక్టర్ సింగరంశ్రీనివాస్,మాజీ సర్పంచ్ సింగరం కుమార్,స్థానిక సంఘ అధ్యక్ష కార్యదర్శులు పిల్లిశ్రీనివాస్,సింగరం శ్రీనివాస్(పెద్ద),ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఐలయ్య,డైరెక్టర్లు శ్రీను,సింగరం కిరణ్ కుమార్,మురళి,పిల్లి ప్రశాంత్,చింటూ తదితరులుఉన్నారు.

## జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

# ఏటూరు నాగారంలో చెకుముకి జిల్లా స్థాయి సైన్స్ సంబరాలు

ఏటూరు నాగారం ఫిబ్రవరి 3మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక జిల్లా కోఆర్డినేటర్ కే. మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎటుర్ నాగారం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు హాజరై ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. ఈ పోటీలలో . సైన్స్ సంబరాలలో పాల్గొనడానికి జిల్లాలోని తొమ్మిది మండలాల నుండి ఇంగ్లీష్ మీడియం నుండి ఒక్కొక్క టీం. తెలుగు మీడియం నుండి ఒకటి. ప్రైవేట్ పాఠశాల నుండి ఒక్కోటి మండల స్థాయిలో ప్రధాన స్థానం నిలిచిన జట్లు మొత్తం 21 టీం లు గా పాల్గొన్నారు. ఇక్కడ నిర్వహించిన రాత పరీక్షలో అర్హత సాధించి న ఆరు టీం లకు మీడియంలో వారిగా విభాగల వారీగా విజువల్ రౌండ్ నిర్వహించడం జరిగింది.విజువల్ రౌండ్లో ప్రథమ స్థానం సాధించిన ఒక్కొక్క జట్టును రాష్ట్రస్థాయికి అర్హులుగా ఎంపిక చేయడం జరిగింది. ఇందు లో ప్రభుత్వ స్కూల్లలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో గోవిందరావుపేట మండలం లోని చల్వాయి జెడ్పిహెచ్ఎస్ ప్రథమ స్థానం , ప్రభుత్వ తెలుగు మీడియం పాఠశాలల విభాగంలో వెంకటాపురం నుగురు జడ్పిహెచ్ఎస్ ప్రథమ స్థానం మరియు ప్రవేట్ పాఠశాల విభాగంలో గోవిందరావుపేట మండలం లోని దసరా గ్రామ సెయింట్ మేరీ స్కూలు లు ప్రథమ స్థానాలు సాధించాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జట్టుకు ప్రతి విద్యార్థికిసర్టిఫికెట్లు బహుమతులుగా విజ్ఞానమంతమైన ప్రశ్నించే పుస్తకాలను



బహుమతులుగా ఇవ్వడం జరిగింది.ఈ జట్లు ఈనెల 9 10 11 తేదీలలో జనగామలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో పాల్గొనుటకు అర్హతను సాధించాయి. ఈ సందర్భంగా జిల్లా జెవివి కోఆర్డినేటర్ కె .మల్లయ్య మాట్లాడుతూ ఇచ్చిన స్కూలుఎల్ను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా



జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉపాధ్యాయులను ఉద్దేశించి జెవివి పర్యావరణ విభాగం బాధ్యులు భాస్కర్ రావు మాట్లాడుతూ పర్యావరణం పట్ల అవగాహన పెంచుకుంటూ సైంటిఫిక్ టెంపర్ పైన అవగాహన కలిగి ఉంటూ విద్యార్థులు బంగారు భవిష్యత్తుకొరకు టెంపర్ తో మెలుగుతూ దేశాన్ని ప్రపంచంలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కోశాధికారి దామోదర్,జెవివి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్, నర్సింగ్, జెవివి కార్యదర్శులు కిరణ్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి,రవితేజ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ జెవివి కార్యకర్తలు ధనుష్ స్వామి డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బొచ్చు సంజీవ జిల్లాలోని వివిధ వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన చేసిన ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడారం జాతర నిర్వహణపై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం



## మేడారం జాతర నిర్వహణకు జిల్లా ఎస్పీ శబరిష్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్

## ముఖ్య అతిధిగా మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి

## సిబ్బందికి జాతర మార్గదర్శకాలను జారీ చేసిన అధికారులు




ములుగు, సూర్యప్రతినిధి/ తాడ్వాయి ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) : సమ్మక్క సారక్క మేడారం జాతరకు కోట్లలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర సజావుగా సాగేలా శనివారం మేడారం నందు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పోలీస్ అధికారులతో సమావేశా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి మాట్లాడుతూ గత జాతరలో ట్రాఫిక్ విభాగనికి ఇంచార్జ్ గా పనిచేసిన అనుభవం ఉందని, జాతరలో ముఖ్యమైన విభాగం ట్రాఫిక్ నిర్వహణ మాత్రమే అని అందరు అధికారులు గుర్తుంచుకోవాల్సింది ఒకటే ట్రాఫిక్ మంత్రం రోడ్డు మీద వాహనం ఆగిందంటే అది ట్రాఫిక్ రద్దీ లేదా ట్రాఫిక్ జాం అర్ధం కాబట్టి పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో రూట్ పెట్రోలింగ్ నిర్వహించాలని



సూచించారు. దారిపొడవున ఎక్కడ కూడా వాహనాలు ఆగకుండా చూడాలని, అనుకోని విధంగా వాహనం చెడిపోతే పక్కకు లాగడానికి 2 కిలోమీటర్లకి ఒక టౌయింగ్ వాహనం, జెసిబి ఏర్పాటు చేయాలనీ, సూదురాల నుండి భక్తులు విచ్చేస్తారు కనుక ప్రతి ఒక్క పోలీస్ భక్తులతో ఓపికతో ప్రేమతో స్పందించాలని సానుకూలంగా స్పందించాలని పస్రా నుండి మేడారం వరకు ఎక్కడ కూడా వాహనాల రద్దీ ఏర్పడకూడదని తెలియచేసారు. జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఉన్నత అధికారులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జాతర పనులపై స్పష్టమైన వివరణను అందించారు. ఇందులో భాగంగా రిసెప్షన్ డ్యూటీస్, ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా రూట్ మొబైల్ పార్టీస్, ప్రతి 4 కిలోమీటర్లకు పోలీస్ ఔటపోస్ట్, సైన్ బోర్డ్స్, రద్దీ విఐపి, వివీఐపీ భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, మీడియా, విఐపి పాసులు వంటి అంశాలపై సిబ్బందికి మార్గదర్శకాలను వివరించారు. అనంతరం ఐజి నోడల్ అధికారులతో వివిధ పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి తగు సూచనలను అందించి ఎవరికి కేటాయించాబడిన సెక్టర్స్ ని వాళ్ళు భౌతికంగా సందర్శించాలని అదేశించారు. ఈ సమావేశంలో అదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే, సిరిసిల్ల డిసిపి సుదీర్ కేకన్, ములుగు ఓఎస్డి అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్తలతో పాటు ఈ కార్యక్రమంలో ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి రైల్వే పెట్రోలు మెన్ ఆత్మహత్య



కేసముద్రం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలోని జమలా పురంకు చెందిన బరిగెల పాండు (42) అనే రైల్వే ఉద్యోగి (రైల్వే పెట్రోల్ మెన్) గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ పి.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం రైల్వే క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న మృతుడు రైల్వే పెట్రోల్ మెన్ పాండు తనకు గల వ్యక్తిగత కారణాల వల్ల గాని లేదా మరే ఇతర కారణాల వల్ల గాని జీవితంపై విరక్తి చెంది కి.మీ.నెం. 422/8-10 డౌన్ మెయిన్ లైన్ కేసముద్రం- తాళ్లపూసలపల్లి రైల్వే స్టేషన్ల మధ్య కేసముద్రం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ చివర డౌన్ మెయిన్ లైన్ పై వెళ్ళు గుర్తు తెలియని రైలుబండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.శవ పంచనామా,శవపరీక్ష నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని మృతుని భార్య సౌజన్య కు అప్పగించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు.కాగా అందరితో కలిసి మెలిసి ఉండే పాండు ఆత్మహత్య చేసుకోవడంతో జమలాపురం కాలనీలో విషాదఛాయలు అలముకోగా, కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయంలో నేడు (ఆదివారం) మండల సర్వసభ్య సమావేశం జరుగనున్నట్లు ఎంపీపీ పున్నం లక్ష్మి తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకానున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొనగా,ఇటీవల పదవి కాలం ముగిసిన అన్ని గ్రామాల సర్పంచులకు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సన్మానం చేయనున్నట్లు తెలిపారు.

## బడ్జెట్ పేరుతో దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వం



### డి.వై.ఎఫ్.ఐ ఉన్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

ఏటూరు నాగారం. ఫిబ్రవరి 3మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లక్షలాది భారతీయ యువకులను ప్రజలను మోసం చేసేవిధంగా ఉందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి. సంజీవ ఆధ్వర్యంలో ఏటూరునాగారం బస్టాండ్ ఆవరణ లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి ప్రసంగం పొడవునా 'ఉద్యోగాల సృష్టి' అనే పదాలు పదే పదే ప్రస్తావించిన, వాస్తవంగా ఎన్ని ఉద్యోగా అవకాశాలు కల్పించారో అనే విషయం అస్పష్టంగానే ఉందని అన్నారు.కేంద్రం లో అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థ లను ప్రైవేట్ పరం చేసి ఎన్నో ఉద్యోగాలు ఊడపీకిన ప్రభుత్వం ప్రజలకు మోసపుర్ధమైన మాటలతో పబ్బం గడుపుతుందని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలతో నిండిపోయాయాని, మంత్రి వాగ్దానాలు కేవలం ఎన్నికల ముందు వాక్చాతుర్యంలా కనిపిస్తున్నాయని అన్నారు.మోడీ ప్రభుత్వం గతంలో ఇలాంటి నెరవేర్చని వాగ్దానాలను ఇచ్చి ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించకుండా మోసం చేసిందన్నారు.అదేవిధంగా 2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 125 దేశాలలో భారతదేశానికి 111 ర్యాంక్ ఇచ్చింది. ఇది దేశానికి 'తీవ్రమైన' ఆకలి తీవ్రతను సూచిస్తుంది. ఇది గత సంవత్సరం ర్యాంక్ 107 (2022) నుండి పడిపోయింది. అయితే నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఆహారం గురించి ఆందోళనలు తొలగిపోయాయని పేర్కొనడం సరియైంది కాదని అన్నారు .బడ్జెట్ మొత్తం వాస్తవానికి దూరంగా ఉందని అన్నారు.యువతను,ప్రజలను విస్మరించి పేదల వెతిరేక మోడీ ప్రభుత్వ బడ్జెట్ను నిరసిస్తూ శనివారం ఏటూరునాగారం బస్టాండ్ సెంటర్లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు నర్సింగం దామోదర్ సౌమ్య రవి, ధనుష్, తేజ స్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ స్క్రీన్ కు పిల్లలను దూరంగా ఉంచాలి

### అపోలో హాస్పటల్ హెచ్వోడి డాక్టర్ ఎ.జగదీష్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ : నేటి ఆధునిక ప్రపంచంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరగడంతో పాటుగా ఎలక్ట్రానిక్ స్క్రీన్లు పిల్లలను తొందరగా ఆకర్షించడం వల్ల పిల్లలలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పిల్లలను తల్లిదండ్రులు ఎలక్ట్రానిక్ స్క్రీన్ లకు దూరంగా ఉంచాలని అపోలో హాస్పటల్ హెచ్వోడి, ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ ఏ జగదీష్ తెలిపారు. శనివారం హనుమకొండలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఆసమ్ దూడుల్స్ చైల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పిల్లల ఎదుగుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సుకు అపోలో హెచ్ ఓ డి ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్. జగదీష్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ లీనా, డాక్టర్ అంకు కుమార్ లు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలు స్థిరంగా కూర్చోలేకపోవడం, మాటలు రాకపోవడం, హైపర్ యాక్టినిటి,



మిగతా పిల్లలతో కలవలేకపోవడం, చదువులో వెనుకబడటం, పెరుగుదల సమస్యలు, ప్రవర్తనలో తేడాలు కనిపించడం లాంటి సమస్యలు ఉన్నప్పుడు పిల్లల తల్లిదండ్రులు నక్కల గుట్ట లోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కనగల తమ క్లినిక్ లో సంప్రదించాలని ఆమె కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాలు**

**బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం అందజేత**



పాలకుర్తి, పిభ్రవరి03 (మేజర్ న్యూస్ సూర్య): పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన సందర్భంగా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కమ్మగాని సోమయ్య తల్లి కొద్దిరోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ , పాలకుర్తి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు పారుపల్లి యాకుబ్ రెడ్డి, కామారపు సునీల్,గడపురం.భాస్కర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## గురిజాలలో బోర్ వెల్ పనులు ప్రారంభం



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని గురిజాలలో స్మశాన వాటికలో నీటి ఇబ్బందులను తొలగించాలనే ఉద్దేశ్యం తో జడ్పీటీసీ నిధులతో బోర్ వెల్ ను ఏర్పాటు చేసినట్లు మండల పార్టి అధ్యక్షుడు నామాల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మ నాభా రెడ్డి,గొడిషాల సదానందంగౌడ్ ,బండారి రమేష్,న్యాయవాది మోటురి రవి,అన్న రాజమల్లు,గ్రామ పార్టి అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం,మాజీ ఎంపీటీసి గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ పోటు రాయపు రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ హరీశ్,అల్లి రవి,బర్ల రాజన్న,బండారివేంకన్న,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకులం కాదు.. సేవకులం

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక

## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

కేసముద్రం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ ఎస్ నియంత పాలనకు విసిగి వేసారి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని, ప్రజల ఆకాంక్ష మేరకు తాము పాలకులుగా వ్యవహరించకుండా సేవకులుగా పనిచేస్తామని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంలో భాగంగా ఇప్పటికే రెండు పథకాలను అమలు చేశామని, త్వరలో మరో రెండు పథకాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరించామని, అలాగే మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదిక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈనెల 6న ఇనుగుర్తి మండలం కోమటిపల్లి, చిన్ననాగారం గ్రామాల్లో ప్రజా వేదిక కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహిస్తామని చెప్పారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శనివారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికలకు ముందు ప్రచార కార్యక్రమానికి ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టగా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తన మొక్కు తీర్చుకున్నారు. అర్చకులు శ్రీనివాసచార్యులు, వాగ్విజయ బట్టర్ ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేను దృశ్యాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్,



కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్రెడ్డి, పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రూ నాయక్, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రావుల మల్లేశం, బండారు దయాకర్, మాజీ సర్పంచులు బాలు నాయక్, నీలం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

### కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం...

కోమటిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, ఘన స్వాగతం పలికారు.



## పంచాయితీ పాలక సభ్యులకు సన్మానం

మహదేవపూర్. ఫిబ్రవరి 3. మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మద్దలపల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్,పాలకవర్గం పదవీకాలం ముగియడంతో శనివారం నాడు అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య గ్రామస్తుల ఆధ్వర్యంలో సర్పంచ్ కోరల సునీత సురేందర్, ఉపసర్పంచ్ సుజాత రాకేష్,లను గ్రామ పంచాయతీ పాలకవర్గ మును ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సర్పంచ్ సునీత సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నుండిగ్రామ అభివృద్ధి కి చేసిన సేవలను ఆయన కొనియాడారు, గ్రామంలో వీధి లైట్లు, అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజ్ పనులు చేపట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుర్గయ్య తో పాటు ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు,గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# పాలకుర్తి అభివృద్ధి కోసం రాజీ లేకుండా కృషి చేస్తాం..!

ప్రజల అభివృద్ధి, సంక్షేమం,అభివృద్దే తమ ధ్యేయం

ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

రాజీవ్ చౌరస్తాలో వేలాదిమందికి మహ అన్నదానం

కేకు కట్ చేసి పంచిన కాంగ్రెస్ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





పాలకుర్తి, పిభ్రవరి 03 (మేజర్ న్యూస్ సూర్య ):మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఓడించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలకు తొలి సారిగా ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలోకాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల సంధ్యారాణిచే కేక్ కోయించి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం



అభివృద్ధి కోసం రాజీ లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం,అభివృద్దే తమ ధ్యేయమన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి,సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు.అనంతరం రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన మహాన్నదానం కార్యక్రమాన్ని ఝాన్సీరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్, ఎంపీటీసీ పుష్పలత నాగన్న, మహిళా,బీసీ,ఎస్సీ,ఎస్టీ సెల్ మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా రూపొందించాలి

## -పంచాయతి రాజ్, గ్రామీణా భివృద్ధి మంత్రి సితక్క

## -వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను పకడ్బందీగా రూపొందిం చాలని, త్రాగునీరు కొరత రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి పై



పటిష్టమైన ప్రణాళిక రూపొందించేందుకు హైదరాబాద్ నుండి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా, ములుగు కలెక్టర్ కార్యాలయం నుండి పి.ఆర్. కమిషనర్ హనుమంతరావుతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లు, సంబంధిత జిల్లా అధికారులతో, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం చేపట్టి పారిశుధ్యం, నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి బెల్ట్ షాప్ లు, గంజాయి, గుట్కా, వంటి దూరలవాట్లపై యువతకు సందేశం ఇస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులను పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ గ్రామాలలో నీటి కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. జాతర లలో భక్తులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు స్వయం సహాయక సంఘ మహిళలకు ఆర్డర్స్ ఇవ్వాలన్నారు. రోడ్లు పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటించడం, నర్సరీలు నిర్వహణ జరగాలన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ తరలింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి నీటి ట్యాంక్ లను శుభ్ర పరచడం, డ్రైన్స్ పరిశుభ్ర పరచడం, బ్లీచింగ్ చెల్లించడం చేపట్టాలన్నారు. పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్ ల తయారు ను స్వయం సహాయక సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వివరిస్తూప్రత్యేక అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించి త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిషన్ భగీరథ, పంచాయతీ శాఖలతో



నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే గ్రామపంచాయతీ కార్యకలాపాలన్ని సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టి గ్రామాలను చైతన్య పరుస్తామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, జడ్పి సి.ఎ.ఓ.రమాదేవి, డి.ఆర్.డి.ఓ.సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి సురేష్, మిషన్ భగీరథ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి, మహిళ శిశు సంక్షేమ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు బస్సును ప్రారంభించిన ఆర్టీసీ డిపో మేనేజర్ శివ ప్రసాద్



మహబూబాబాద్, టౌన్ ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ డిపో నుండి తెలంగాణ అతి పెద్ద జాతర మేడారం వెళ్ళుట కొరకు బస్సు సర్వీసు ను శనివారం ప్రారంభించిన డిపో మేనేజర్ ఎం.శివ ప్రసాద్ . ఈ సందర్భంగా డిఎం మాట్లాడు తూ మహబూబా బాద్ బస్టాండ్ నుండి ఉదయం 6 గంటలకు ప్రత్యేక బస్సు మేడారం జాతర వరకు నడపబడునని తెలియ పరుస్తూ మేడారం నుండి మహబూబాబాద్ వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం సాయంత్రం5 గంటలకు మేడారం నుండి బస్సు బయలు దేరునని తెలుపుతూ, తెలంగాణ ప్రభుత్వంమహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నం దున, కుటుంబంతో ప్రయాణికులు ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోని ఆర్టీసీసంస్థ బలోపేతానికి సహకరింస్తు,సురక్షితమైన ప్రయాణం చెయ్యాలని డి ఎం కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఐ వెంకన్న , ఏఎంఎఫ్ పాపిరెడ్డి,సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ , వెంకన్న వెల్ఫేర్ మెంబర్స్ సాంబయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి: ఏఈఓ రామకృష్ణ

నర్సింహులపేట,ఫిబ్రవరి03 సూర్య మేజర్ న్యూస్ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు.శనివారం మండలంలోని పడమటిగూడెం శివారులో మొక్కజొన్న పంటలను పరిశీలించడం జరిగిందని వారి తెలిపారు.మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును గుర్తించడం జరిగిందని దాని నివారణకు ట్రైకోగ్రామ బదనికలను ఎకరానికి 20,000 వేల చొప్పున పొలంలో విడుదల చేయాలన్నారు.గ్రుడ్లను గమనించిన వెంటనే ఎకరానికి ఒక లీటరు వేపనూనెను లేదా 5% వేప గింజ కషాయాన్ని పిచికారీ చేయాలని తొలిదశ గొంగళి పురుగులను నివారించుటకు ఎకరానికి 500మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 400 మి.లీ. క్వినాల్ ఫాస్ మందులను పిచికారీ చేసుకోవాలన్నారు.గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.డి. 80గ్రా.లేదా స్పీనోశాడ్ 45% ఎస్.సి. 60మి.లీ.ఎకరానికి సుడులు లేదా మొవ్వ లోపలి ఆకులు పూర్తిగా తడిచేటట్లు పిచికారీ చేసి అవసరాన్ని బట్టి 2 నుండి 3 సార్లు మందును పిచికారీ చేయాలి.ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు 10కిలోల తవుడు+ 2కిలోల బెల్లం మరియు 2 లీటర్ల నీరు కలిపి



24గంటల పాటు పులియబెట్టి.ఆ మిశ్రమానికి 100గ్రా. థయోడికార్బ్ మందును జోడించి సాయంత్రం వేళల్లో సుడులు/పత్రగుచ్ఛం /మొవ్వులో వేయాలి.ఈ పురుగు యొక్క ఉనికిని రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తూ,సరైన యాజమాన్య పద్ధతులను సరైన సమయంలో పాటించి,ఈ పురుగు యొక్క ఉధృతిని మరియు పురుగు వలన కలిగే అపారమైన నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు.

# శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను సజావుగా జరిగేలా చర్యలు తీసుకోండి

## స్పెషల్ అధికారులకు జాతర డైరెక్టర్ల విన్నపం

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మొగుళ్ళపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన జరిగే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జాతర ఉత్సవ కమిటీ డైరెక్టర్లు మొగుళ్లపల్లి, ముల్కలపల్లి గ్రామాలకు చెందిన స్పెషల్ అధికారులకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభమైనప్పటినుండి రాజకీయ పార్టీలకతీతంగా మొగుళ్ళపల్లి, ముల్కలపల్లి గ్రామాలకు చెందిన డైరెక్టర్లందరూ కలిసి జాతర ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని, ప్రశాంతమైన వాతావరణంలో జాతర ఉత్సవాలను నిర్వహించుకునే వారమని డైరెక్టర్లు తెలిపారు. కాగా ప్రస్తుతం జాతర ఉత్సవ కమిటీలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవడంతో.. జాతర ఉత్సవ కమిటీ ఎన్నికల్లో జాప్యం జరుగుతుందన్నారు. కాగా డైరెక్టర్లమంతా కలిసి జాతర ఉత్సవాలను సజావుగా నడిపించే సమర్థత కలిగిన వారిని ఎంపిక చేసుకుందామనుకుంటే అందులో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండడంతో..కొంతమేర జాప్యం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రెండు గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు చొరవ తీసుకొని డైరెక్టర్లమంతా కలిసి జాతర ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

## జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి



నర్సింహులపేట, ఫిబ్రవరి 03 సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని మహబూ బాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి కోరారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభల గోడ పత్రికను నోడల్ అధికారి రామ్మోహన్ రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11,12వ తేదీలలో ఖమ్మంలో జరిగే మహాసభకు మేధావులందరూ హాజరవుతున్నారని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత అనే ప్రధాన అజెండాతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నర్సింహులపేట మండల అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, వెంకట రామ నరసయ్య,చిదిమెల్ల బిక్షం,శేఖర్,రాజు,లింగరాజు, నెహ్రూ, పద్మావతి,పద్మావతి,సంధ్య, శ్వేత,సునీత,రిజ్వానా,సుజాత, శేషు కుమార్,కుమారస్వామి, డానియల్,రవీందర్,లాల్చంద్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 21 వేల ప్రింటర్ బహూకరించిన పూర్వ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గతంలో ఎఫ్ఏ సి ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి ప్రస్తుతము భూపాలపల్లి జిల్లా కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతి పై వెళ్లిన జన్నపురెడ్డి ఉమారాణి తల్లి జన్నపురెడ్డి సంధ్యావళి జ్ఞాపకార్థం రూ. 21 వేల విలువైన ప్రింటర్ ను డీఈవో వాసంతి చేతుల మీదుగా పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఉమారాణి సేవా తత్పరతను డిఇఓ వాసంతి ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజ సహకారం అవసరమని ప్రభుత్వం అందించే నిధులతో పాటు సేవా తత్పరత కలిగిన వారు తగిన సహకారం అందించాలని కోరారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. జయ మాట్లాడుతూ పాఠశాలకు నిత్యం అవసరమయ్యే ప్రింటర్ బహూకరించిన ఉమారాణి దాతృత్వాని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులంతా కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు కె. ఫ్లోరెన్స్, వాడపల్లి సుధీర్ బాబు, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంఈఓ రత్నమాల, మండల విద్యాశాఖ నోడల్ అధికారి సరళ, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాపమ్మ, గెజిటెడ్ హెడ్మాస్టర్లు సలీం, రవీందర్, ప్రభాకర్ రావు,ఎం ఆర్ సి సిబ్బంది స్వప్న, అశోక్, సంపత్, స్వామి రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్లు లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, గ్రామ పెద్దలు కాసాని రమేష్, కాసాని బాబు, అరుణ, రాజు,పిఎస్ ఉప్పరపల్లి ఉపాధ్యాయులు రమేష్ ,సంధ్యారాణి, వేద ప్రకాష్, సీనియర్ ఉపాధ్యాయులు వేణుబాబు, పూర్వ ఉపాధ్యాయులు



రమణారావు, రవికుమార్, శ్రీనివాస్,ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీత, శశిధర్, కె .సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు,వి. మమత, ఉదయ్ కుమార్, జి సుందర్, సిహెచ్ మాధవి, కె.మాధవి, టి.మురళి కె.మోహన్ రావు, ఓ కృష్ణ , క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో సాంబన్న పాత్ర మరువలేనిది

### హెచ్ఎం.బీరం జనార్ధన్ రెడ్డి



కేసముద్రం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధిలో గ్రామ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య పాత్ర మరువలేనిదని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు భీరం జనార్ధన్ రెడ్డి అన్నారు.శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సాంబయ్య ను ఉపాధ్యాయులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం. బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సాంబన్న బేరువాడ గ్రామ సర్పంచ్ అయిన తర్వాత పాఠశాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి గ్రౌండ్ లెవెల్, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచినట్లు తెలిపారు. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో పనులు చేపట్టి పూర్తి చేశారని. పాఠశాలలో నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పాఠశాల అభివృద్ధికి ఎంతగానో సహకరించినట్లు హెచ్ఎం. జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.కృష్ణ ఎంరాజు బి.శ్రీనివాస్ బి. వెంకన్న జి.శ్రీలత బి.శోభ ఎం.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## 5న మంత్రి శ్రీధర్ బాబుచే మండల పరిషత్ కార్యాలయం ప్రారంభం



మహాదేవపూర్. ఫిబ్రవరి 3. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల పరిషత్ నూతన కార్యాలయ భవణం ను ఫిబ్రవరి 5 సోమవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఐ.టి. పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని ఎంపీపీ బి. రాణీబాయి రామారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కన్నారు. అదివారం నిర్వహించాల్సిన ప్రారంభోత్సవ కార్యక్రమం అనివార్య కారణాల వల్ల సోమవారం కు వాయిదా పడిందని వారు తెలిపారు,ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ బి. రాణీ బాయి రామారావు ఒక ప్రకటనలో పేర్కన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ, ములుగు జిల్లా ఉపాధ్యక్షునిగా గడ్డం బిక్షపతి గౌడ్



ఏటూరునాగారం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య : బహుజన్ సమాజ్ పార్టీ, ములుగు జిల్లా ఉపాధ్యక్షునిగా ఏటూరునాగారం గ్రామ కార్యకర్త, గడ్డం బిక్షపతి గౌడ్ ని ములుగు జిల్లా పార్టీ కార్యాలయం లో శనివారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించడం జరిగింది.అనంతరం గడ్డం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, నా పై నమ్మకంతో ఇంత చక్కటి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఏ రాజకీయ పార్టీ లో ఉన్న మా బీసీ లను,వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నారు, తప్ప ఎక్కడ మాకు ఏ పార్టీ లో కూడా, సముచిత స్థానం కల్పించలేదు.బీసీ లకు సరైన సముచిత స్థానం, దక్కాలంటే అది ఒక బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటినుండి నాపై ఇంకా బాధ్యత పెరిగింది, అని నేను ఎల్లవేళలా జనాల్లో మమేకమై ప్రజల సమస్యలపై పోరాడుతానని అన్నారు.



## ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి

### సూర్యాపేట తండా గ్రామ శివారులో చోటుచేసుకున్న సంఘటన

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని సూర్యాపేట తండా గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఇదే సూర్యాపేట తండాకు చెందిన దారావత్ లక్ష్మణ్ (40) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో కిరాయికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా గ్రామ శివారులో ఆటో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్ఐ పస్తం శ్రీనివాస్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నర్సంపేట పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



## మిత్రుడికి బాల్య మిత్రుల ఆర్థిక చేయూత

### రూ.28 వేలు అందజేత



కేసముద్రం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టాపురం కాలనీకి చెందిన కొంగరి శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.వైద్య ఖర్చులకు చేతిలో డబ్బులు లేకపోవడంతో కేసముద్రం స్టేషన్ జడ్పీహెచ్ఎస్ 1993- 94 ఎస్ఎస్సీ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు స్పందించి శనివారం వైద్య ఖర్చుల నిమిత్తం తమ బాల్య మిత్రుడికి రూ.28 వేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్ల తీగల రవి, రామడుగు ధర్మాచారి, కముటం స్వామి, ఎస్కే అఫ్జల్, కరుణాకర్, కట్కూరి శ్రీనివాస్, గోపి, రంగనాథ్, జగదీష్, లింగమూర్తి,నీరజ, ప్రభురాణి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాల తోనే అధిక దిగుబడి

### అడ్వాంటా సీడ్స్ కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి



మహాదేవపూర్, ఫిబ్రవరి 3. మేజర్ న్యూస్ సూర్య: నాణ్యమైన విత్తనాల తోనే అధిక దిగుబడి వస్తుందని అడ్వాంటా సీడ్స్ కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి అన్నారు. శనివారం నాడు మహాదేవపూర్ మండలం బ్రాహ్మమ్మనపల్లి శివారు లోని మిర్చి తోటలను వారు క్షేత్ర పరిశీలన చేశారు. బ్రాహ్మణపల్లి చెందిన రైతు కోరిపెల్లి రవీందర్ రావు మిర్చి తోటలో అడ్వాంటా సీడ్స్ కంపెనీ వారి గోల్డెన్ వండర్ హార్ట్ మిర్చి రకాన్ని రవీందర్ రావు చేనులో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు, ప్రదర్శనను సుమారు 200 మంది రైతులు తిలకించినారు. ప్రస్తుతం ఉన్న వాతావరణంలో అన్ని రకాల చీడపీడలను తట్టుకొని పచ్చదనంతో తోట ఏపుగా పెరిగి మంచి కాపు వచ్చిందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు, కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఎంచుకోవాలని అధిక దిగుబడి పొందడానికి సలహాలు సూచనలు అందించారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు కటకం అశోక్ కడార్ల శంకర్,డీలర్లు రాజబాబు. శేఖర్ మరియు కంపెనీ ప్రతినిధి తోట సమ్మయ్య రైతులుపాల్గొన్నారు.



## ముగిసిన జిల్లా క్రికెట్ టోర్నమెంట్

### విన్నర్‌కు 50 వేలు, రన్నర్‌కు 25వేలు అందచేత

### కట్కూరి దేవేందర్‌రెడ్డికి ఘన సన్మానం



పరకాల, ఫిబ్రవరి 03, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కట్కూరి స్రవంతి రెడ్డి దంప తుల కుమారుడు యశ్వంత్ సాయి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన జిల్లా క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసాయి. జనవరి 4న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేతుల మీదిగా ప్రారంభం అయిన జిల్లా క్రికెట్ టోర్నమెంట్ సుమారు నెల రోజుల పాటు కొనసాగాయి. సుమారు 5 0 టీములు పాల్గొన్నాయి. శనివారం ఫైనల్‌లో హనుమకొండ, పరకాల టీములు తలపడగా పోటీలను పరకాల సిఐ జూపల్లి వెంకటరత్నం ప్రారంభించారు. గెలుపొందిన వినర్ జట్టుకు 50వేలు, రన్నర్ కు 25వేల అందచేశారు. కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, ఎస్త్స శివకృష్ణ, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, పర్నెం మల్లారెడ్డి, దాసరి బిక్షపతి, దుగ్యాల రాజేశ్వర్‌రావు, బొమ్మకంటి చంద్రమౌళి, మంద నాగరాజు, మచ్చ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## చర్మ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి



చిట్యాల, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్: చర్మ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుష్టి వ్యాధి వైద్యులు బాలకృష్ణ అన్నారు. శనివారం మండలం నవాబుపేట గ్రామంలోని ప్రపంచ కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బాలకృష్ణ, పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు చర్మ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. శరీరం పై ఏర్పడే మచ్చలను గమనించి వాటికి స్పర్శ ఉందా లేదా అని గమనించాలన్నారు. స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. విద్యార్థులందరూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి లక్షణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుచరత, ఏఎన్ఎ జయలత, సుమలత ఆశా వర్కర్లు కమల, సరోజన, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు, తీగల బాలకృష్ణ, పర్లపల్లి సమ్మయ్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన జంగల్ కట్టింగ్ మరమ్మతులు



ఆత్మకూర్ ఫిబ్రవరి 03,( సూర్య న్యూస్): మినీ మేడారం గా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర పనులు వేగం పుంజుకున్నాయి. భక్తులు పలు జిల్లాల నుండి పెద్ద ఎత్తున హాజరవుతారు. ఈసారి కోటికి పైగా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పలు శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనులు కొనసాగిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ జాతరకు వచ్చే పలు రహదారులకు జంగిల్ కటింగ్ పూర్తి చేశారు ముఖ్యంగా నాగయ్య పల్లి నుండి అక్కంపేట వరకు, ముస్తాలపల్లి నుండి అక్కంపేట వరకు , ముస్తాలపల్లి నుండి అగ్రంపాడు వరకు, అగ్రంపాడు నుండి జాతర వరకు కామారం నుండి వయా చౌలపల్లి మీదుగా జాతర వరకు, బగ్గోని పల్లి నుండి అగ్రంపాడు వరకు రోడ్లకు మరమ్మతులు రోడ్లకు ఇరువైపులా మొరమట్టి లెవలింగ్ పనులు జరుగుతున్నాయి. అలాగే జాతరలో కమ్యూనిటీ హాల్ మిగిలిపోయిన పనులు, జాతర ప్రాంగణంలో క్యూ లైన్ లో ఏర్పాటు సిమెంట్ లెవలింగ్ పనులు పూర్తి చేస్తున్నారు. 3.25 లక్షల వ్యయంతో ఈ మరమతు పనులు, చేపట్టారు..ఈనెల 10వ తేదీ కల్లా పనులు పూర్తి చేస్తాంపి ఆర్ ఏ ఈ లత ఈనెల 10వ తేదీ కల్లా జాతరకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ఏఈ లత తెలిపారు. ఇప్పటికే రోడ్లకు జంగల్ కటింగ్ పూర్తిచేసి రహదారులకు మరమ్మతులతో పాటు రోడ్లకు ఇరువైపులా మొరం మట్టి చదును చేసే పనులు చేపట్టామని అవి పూర్తి కావస్తున్నాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని లత తెలిపారు.



## కోమటిపల్లి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్



ఇనుగుర్తి ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండలం కోమటిపెల్లి గ్రామంలో స్వయంబు వెలిసిన శ్రీ లక్ష్మీ నారాయణ దేవుడిని దర్శించుకొని కోమటిపెల్లి గ్రామంలో తనకున్నటువంటి అనుబంధాన్ని ప్రజలతో నాయకులతో పంచుకు న్నారు. అదేవిధంగా పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, కేసముల మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజీ జెడ్పిటిసిలు కదిరి సురేందర్,బండారు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం, సీనియర్ నాయకులు బండారు దయాకర్, ఇస్లావత్ బాలు నునావత్ భద్రు, నునావత్ బాలు, రామావత్ కీమా, బానోతు ఈరు, పాలపాక నాగరాజు, ఇస్లావత్ చందు, ఆరెందుల రాజు, మల్లం అజయ్, షేరు శీను, గుగులోతు మహేందర్, గోసుల మల్లేష్, కొట్టం యాకమూర్తి, ఉమ్మగాని ప్రభాకర్, రాజు, మహిళ అధ్యక్షురాలు ఒర్రె కవిత,కుమార్, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్

### బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత

### సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### మాజీ సర్పంచ్ వెంకన్న



కేసముద్రం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): బరువెక్కిన గుండెలతో బాధపడుతున్నటువంటి పేద ప్రజలను తన కుటుంబ సభ్యుల బాధలుగా భావిస్తూ కేసముద్రం మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలువేరు సమ్మయ్య గౌడ్ సేవలందిస్తున్నారని అర్పణ పల్లి మాజీ సర్పంచ్ గంధసరి వెంకన్న అన్నారు .ఇటీవల ప్రేగు క్యాన్సర్ తో మరణించిన పసునూరి చిన్న వెంకన్న కుటుంబాన్ని గోపా డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి 100 కిలోల బియ్యాన్ని ,నెలకు సరిపడా సామాను అందజేశారు. మృతుడు వెంకన్నకు భార్య యాకమ్మ , కుమారుడు పవన్, కూతురు వెన్నెల ఉండగా వారు డిగ్రీ ,ఇంటర్ చదువుతున్నారు.వారి విద్యాభ్యాసానికి ఎటువంటి అవసరం ఉన్నా గాని సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని సమ్మిగౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉప్పలయ్య మాట్లాడుతూ ఈ రోజుల్లో ఎవరి కుటుంబాన్ని వారే మోయటానికి భారంగా భావించే సమయంలో కల్మషం లేకుండా బాధలు ఉన్నవాళ్లంతా నావాళ్లే అంటూ, ప్రతి ఒక్కరికి తన సహాయాన్ని అందిస్తున్న చిలువేరు సమ్మి గౌడ్ ను అభినందించారు .హాజరైన అర్పణ పెల్లి గ్రామ ప్రజలు, వెంకన్న కుటుంబ సభ్యులు సమ్మన్న చేసే సేవలను మేము ఎల్లప్పుడూ గుర్తించుకుంటామని, అదేవిధంగా తనని గుండెల్లో పెట్టి కాపాడుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దామెర కొండ ప్రవీణ్ కుమార్, రావుల మురళి,బబ్బురి ఉప్పలయ్య,కామగోని సారయ్య, గంధసిరి వెంకన్న, గంగారపు వెంకన్న,మోడెం రాజు, గంధసిరి విజేందర్, కామగోని సాంబయ్య, గంధం సంతోష్, బబ్బురు సతీష్, బబ్బురి సందీప్, గంధసిరి సంతోష్. గంధసిరి వెంకటాద్రి,గంధం వెంకటాద్రి, చింతనూరు వెంకన్న,గంధం శ్రీను, గంధసిరి యాకాంబరం, గంధం రమేష్,గంధసిరి యాకన్న, గంగారపు విజేందర్,గంధం శ్రీనివాస్, మోడం వెంకటాద్రి, బబ్బురు వెంకన్న. చింతనూరు వెంకన్న, మారగొని యాకాంబరం, బబ్బురి శ్రీనివాస్, గంగపురపు నరేష్,గంధం వెంకన్న,నల్లమాసాల రాములు,రావుల అల్లూరు, గంధం సతీష్, వేలుకొండ మధు,బత్తుల నరేష్, గుండాల శివాజీ , బిర్రు సుదర్శన్, వేల్పుకుండ కరుణ, పందుల మహేష్, పందుల నరేష్, ముత్యాల యాకయ్య, గుండాల ఉపేందర్ ,గుండాల కృష్ణ, మంద భద్రయ్య ,పందుల వెంకన్న, వేల్పుగొండ సురేష్ వడ్డీ యాకయ్య పత్యం తిరుపతి, సింగని మహేష్, సింగని వెంకటేష్, బుడగబోయిన అశోక్, శానబోయిన శ్రీనాథ్,యాట సురేష్,అమ్మ రాజు, శ్రీను సింగని రాము,ముదురు కట్టయ్య,దూడ కొమార్, ముదురు కుమార్, గోవిందు, వీరస్వామి, వేల్పుగొండ దయాకర్, వేల్పుకుండ అశోక్,అఖిల్, నవీన్, అయాబ్ ,సిద్దు, ఎస్కే చాంద్ లు పాల్గొన్నారు